అధికారుల నిర్లక్ష్యం - అరటి తోట దగ్ధం

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని మెల్లెంపూడిలో విద్యుత్ తీగలు తెగి పడి అరటి తోట అగ్నికి ఆహుతైంది. విద్యుత్ అధికారులకు విద్యుత్ తీగలు గురించి అనేక సార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదని రైతు సంజీవ్ రెడ్డి తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతుకు రూ.5 లక్షలు పంట నష్టం జరిగింది. విద్యుత్ అధికారులకు ప్రజల నుంచి విద్యుత్ బిల్లులు వసూల్ చేసే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల మీద లేదని విద్యుత్ అధికారులు రైతు ఫిర్యాదు చేసిన సమయంలో స్పందించి విద్యుత్ తీగలు సరి చేసి ఉంటే రైతుకు నష్టం వచ్చి ఉండేది కాదు అని స్థానిక రైతులు వాపోతున్నారు. దీనిపై విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అక్కల సత్యనారాయణ స్పందిస్తూ వాస్తవాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హమాలీల ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు: హమాలీ సమస్యలపై ఈ నెల 10వ తేదిన గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఏపీ అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో బుధవారం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కరోనా సమయంలో మార్క్‌ఫెడ్ సంస్థ వారు రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు సందర్భంగా హమాలీలకు క్వింటాకు రూ.22లు ఇస్తామని పనిచేయించుకొని అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన మొత్తంలో ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా సుమారు మూడు సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అధికారులను ఎన్నిసార్లు కలిసిన స్పందించడం లేదని, ఈ నేపథ్యంలో కార్మికులందరూ ఐక్యమత్యంతో పెద్దఎత్తున పోరాటం చేస్తే విజయం సాధించవచ్చని అన్నారు. ప్రతి ఒక్క రూపాయి సాధించే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. యూనియన్ గౌరవ సలహాదారు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా హమాలీ కూలీలకు కూలి డబ్బులు చెల్లించకపోవడం అత్యంత దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు భరోసా కేంద్రాల వలన మార్కెట్ యార్డులు నాశనమయ్యాయని ఆరోపించారు. మార్కెట్ యార్డ్‌లను నమ్ముకుని జీవనం సాగిస్తున్న వేలాది కుటుంబాలు పనులు లేక వీధినపడ్డాయని అన్నారు. తక్షణమే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని హమాలి కార్మికులకు పనులు చూపించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సాంబయ్య, వీరాంజనేయులు, మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు: భారత ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి బుధవారం గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. జిల్లాలోని వివిధ పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు అధికారులు ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ హోదాలలో బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. గుంటూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్‌లు ప్రసంగించారు. రాష్ట్ర కిసాన్ కేత్ మజ్దూర్ యూనియన్ వైస్ చైర్మన్ లావు అంకమ్మ చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయ్ కుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్, ప్రధాన కార్యదర్శి పాలపాటి అనిల్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రత్తయ్య, వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, కృష్ణ, సుధీర్ బాబు, సయ్యద్ జాని గోల్డ్, మెహబూబ్, మల్లెల మోషే, బిజినేపల్లి రాము, మల్లవరపు చిన్న, వాల్మీకి శ్రీనివాస్, పరిశుద్ధ నాగేశ్వరరావు, ఆళ్ళ దాస్, బోడపాటి శ్రీను, దేవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం జిల్లా అధ్యక్షులుగా గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, బిట్రగుంట మల్లిక, నారదాసు రామచంద్ర చట్టాల, త్రినాథ్, శిఖా బాలు, కొర్రపాటి నాగేశ్వరరావు, కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మ పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి బీజేపీ గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌చార్జ్ ఇత్తడి కిరణ్, తూర్పు కోకన్వీనర్ వనమా నరేంద్ర, ప్రధాన కార్యదర్శులు రాచమల్లు భాస్కరరావు, అప్పిశెట్టి రంగా, కుమార్ గౌడ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాయపూడి ఏసుబాబు, ఈదర శ్రీనివాస్ రెడ్డి, తాడువాయి రామకృష్ణ, మైనార్టీ మోర్చా నాయకులు నాగుల్ మీరా, సురేష్ జైన్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా జరిగింది. డీఈఓ పి.శైలజ బాబు, ఉప విద్యాశాఖ అధికారి కె.సుధాకర్ రెడ్డి, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల మేనేజర్ వజ్రబాబు, ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం, డీఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నేతాజీ సేవా సమితి(ఎన్‌ఎస్‌ఎస్) 76వ వార్షికోత్సవం, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ అధ్యక్షులు నారిశెట్టి మల్లేశ్వరరావు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్, శంకర్, రఘు, మల్లి, బాలయ్య, కిరణ్, ఆర్.శ్రీను, వి.ప్రసాద్, ఎల్.సుబ్బారాయుడు, శివ, సత్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మేడికొండూరు మండలంలోని డోకిపర్రు పంచాయతీ శాంతిపాలెంలో బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ పాల్గొన్నారు. డోకిపర్రు సర్పంచ్ కె.చిన కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కె.మహాలక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్.శ్రీనుకృష్ణ, ఆర్.వెంకటేశ్వర్లు, ఆర్.చంద్రరావు, జి.చిట్టెమ్మ పాల్గొన్నారు.

గుంటూరు కార్పొరేషన్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా స్థానిక మార్కెట్ సెంటర్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్, శాసనమండలి సభ్యులు లక్ష్మణరావు, చంద్రగిరి ఏసు రత్నం, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, సంయుక్త కలెక్టర్ రాజకుమారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు, జిల్లా అధికారులు, దళిత, గిరిజన సంక్షేమ సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అమరావతి బస్‌స్టాండ్ సెంటర్లలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు నరిశేటి వేణుగోపాల్, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయా, ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కవికోకిల గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ కార్యదర్శి గుజ్జర్లపూడి సురేష్ బాబు, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు డీఆర్ మస్తాన్, రవి, కోటి పాల్గొన్నారు.

పెదకూరపాడు రూరల్: గుంటూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యాలయంలో బాబుజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నియోజకవర్గ వైసీపీ నాయకులు భవిరిశెట్టి హనుమంతరావు, కొండవీటి వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు పచ్చల ఆనందరావు, కృష్ణారెడ్డి, భాష్యం ఆంజనేయులు, దర్శి వెంకటేశ్వరరావు, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల టీడీపీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులుగా మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం వ్యవహరించారు. బత్తుల శ్రీనివాసరావు, నెల్లూరి వెంకటయ్య, శివరాత్రి పెద్ద శీను, వెనగండ్ల కోటయ్య, తిరవాయి పాటి ఆంజనేయులు రాయుడు, సాంబశివుడు రాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండలంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మల్లాపరపు రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని స్థానిక సెంటర్‌లో జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందకూరి శ్యామ్ బాబు, ముట్లూరి నాగబాబు, రంగబాబు, మణిరత్నం, విజయ్ బాబు, ప్రభాకర్, ఏసుబాబు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతలలో: మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక రెంటచింతలలో బుధవారం ఘనంగా జరిపారు. పోలీసు స్టేషన్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో నారాయణపురం శ్రీనివాసరావు, లూర్దు రెడ్డి, పూజల వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు తిరుపాల్ నాయక్, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెనాలి: జగజ్జీవనరామ్ అణగారిన వర్గాల జీవితాల ఉద్ధరణకు విశేష కృషి చేశారని ఆయన జీవితాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం తెనాలి రైల్వేస్టేషన్ వద్ద ఆయన విగ్రహానికి 116వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ ఛైర్మన్ ఖాలేదా నసీం, తోటకూర రమణారావు, కాళిదాసు వెంకటేశ్వరరావు, కోలావాసు, సుకుమార్ ఎస్కేలు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం: బాబు జగజ్జీవన్‌రావు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ దారా అంబేద్కర్ అధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్‌లోని బాబు జగజ్జీవన్‌రావు విగ్రహానికి గుంటూరు తూర్పు కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, పశ్చిమ కన్వీనర్ తోట రామకృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివళులర్పించారు. జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌ఛార్జ్ ఇత్తడి కిరణ్, తూర్పు కో-కన్వీనర్ వనమా నరేంద్ర, ప్రధాన కార్యదర్శులు, రాచమల్లు భాస్కరరావు, అప్పిశెట్టి రంగా కుమార్ గౌడ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాయపూడి ఏసుబాబు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్‌రావు 115వ జయంతి వేడుకలు భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ ఆధ్వర్యంలో భీమ్ భారత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్. న్యాయవాది ఎం. సుబ్బారావు. భీమ్ భారత్ జిల్లా మహిళ నాయకులు షేక్.బాజీ, చేవూరి కోటేశ్వరమ్మ, కోడెల లక్ష్మి పాల్గొన్నారు. సామాజిక న్యాయ పోరాట యోధుడు స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, దేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 115వ జయంతి కార్యక్రమం బుధవారం పట్టాభిపురంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానాలో జరిగింది. మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరి, కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల హక్కుల మహా నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని విద్యావేత్త ఇ.చంద్రయ్య తెలిపారు. సామాజిక, రాజకీయ భానిసత్వంపై జీవితాంతం యుద్ధం చేసిన వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆయన కొనియాడారు. బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ 115వ జయంతి సందర్భంగా అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్డు నందలి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీహెచ్ ప్రసాద్, ఎల్.మురళీకృష్ణ, దేవదాసు, వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

జీగ్జీవన్ రామ్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి: భారత ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నవులూరులో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. దేశంలో జగ్జీవన్‌రామ్ నిర్వహించిన ఉన్నత పదవులపై పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బాబూ జగ్జీవన్ రామ్ విద్యా పీఠంలో పరిశోధన విద్యార్థిగా ఉన్న పిడతల అభిషేక్ రాసిన పరిశోధనా పుస్తకం నేడు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని వర్సిటీ పరిశోధనా విద్యార్థులు నవులూరు మక్కెవారి పేటకు చెందిన ఈపూరి బ్రదర్స్ డాక్టర్ ఈపూరి శేషగిరి, సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నంల ద్వారా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణా రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, కమిషనర్ శారదాదేవి సమక్షంలో ఎమ్మెల్యే ఆళ్ళ ఆవిష్కరించారు.

CHANGE OF NAME

I, VISHNUMULAKALA APPARAO (Old Name), S/o. VINAYAKARAO, R/o. # 17-11-776, 1st Floor, 1/7 Vidya Nagar, Beside Bhavana Enclave Appartment, Guntur - 522 007, Guntur District, A.P. Have changed my name to **VISHNUMOLAKALA APPARAO.** Hearafter my name known as **VISHNUMOLAKALA APPARAO**

కంటి చూపును కాపాడుకోండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు: మానవ శరీరంలోని అవయవాలలో నేత్రం ముఖ్యమైందని, నేత్ర సంరక్షణ ద్వారా మనిషి మనుగడ సాధ్యమౌతుందని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. ప్రతిఒక్కరూ నేత్ర సంరక్షణ చేసుకోవాలని సూచించారు. స్థానిక శారదకాలనీ స్థూపం సెంటర్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మాల్యాద్రి ప్రారంభించారు. 57 డివిజన్ కార్యదర్శి దండు రవీంద్రబాబు, 54వ డివిజన్ కార్యదర్శి రాగం నాగరాజు, సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్లు రవి, జూనియర్ రవి, చెరుకూరి వెంకటేశ్వర్లు, నాగేళ్ల బ్రహ్మయ్య, రసూల్, నగర ఏఐవైఎఫ్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, శేఖర్, శంకర్, దానియేల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులు

విశాలాంధ్ర-ఈపూరు: నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులని తొలి మూడు నెలలపాటు పశు వైద్యుల సాయంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో బుధవారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈపూరు పశువైద్యాధికారి శ్రీనివాసమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పశువైద్యాధికారులు సురేష్, శ్రీరాములు, గోపాలమిత్రాలు, రైతులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు పునరంకితం కావాలి

విశాలాంధ్ర-గుంటూరు: ఎస్టీయూ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కీర్తిశేషులు వీణ విజయరామరాజు 23వ వర్ధంతి సందర్భంగా గుంటూరు ఎస్టీయు భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ వీణ విజయ రామరాజు ఉపాధ్యాయ వాణి సంపాదకుడుగా పోస్ట్ కార్డు తప్ప ఏ సమాచార వ్యవస్థ లేని ఆ రోజుల్లో వాణి సహకారంతో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి ఈనాటి ఉద్యమాలకు దిశానిర్దేశం చేశారన్నారు. ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, రాష్ట్ర కాన్సిలర్లు డీఏ జోసెఫ్, ఎంపీ సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు పేరేచర్ల శ్రీనివాసరావు, కేవీ రమణ, బి.విజయబాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సమ సమాజ స్థాపనకు కృషి చేసిన నిత్య కృషీవలుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్టీయూ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

కోనకు మతిభ్రమించింది

విశాలాంధ్ర-రొంపిచర్ల: బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, వివాదస్పద వ్యాఖ్యలు చేస్తే బాపట్ల నియోజకవర్గంలోని దళితులంతా తగిన బుద్ధి చెబుతారని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. మండలంలోని అంబేద్కర్ నగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోన రఘుపతి చేసిన వ్యాఖ్యలు దళితులను కించపరచడమేనని అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే రఘుపతి చేసిన వివాదస్పద వ్యాఖ్యలపై బహిరంగంగా దళితులందరికీ క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వసంత కుమారి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-అమరావతి: మండలంలోని మల్లాది గ్రామ శివారు పొందు గల గ్రామంలో వేంచేసియున్నా శ్రీ పోలేరమ్మ తల్లి దేవాలయం బుధవారం జరిగిన ప్రథమ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంత కుమారి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఆమెను సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు

విశాలాంధ్ర-తెనాలి: రజక వలంటీర్ సర్వీస్ సొసైటీ (ఆర్‌వీఎస్) తెనాలి అధ్వర్యంలో 2022-23కు రజక కమ్యూనిటీ లోని పేదవిద్యార్థులకు ఉపకార వేతనములు, డ్రెస్ మెటీరియల్, విద్యామెటీరియల్ ఉచితంగా అందజేయనున్నారు. రజక పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులు వివరములు, పాఠశాల పేరు, సెల్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్‌తో అధ్యక్షులు పి.ప్రసాద్, కార్యదర్శి పి.శ్రీనివాస్ సంప్రదించాల్సి ఉంటుంది.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించాలని ఉమ్మడి గుంటూరు జిల్లాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సీహెచ్‌ఓ)ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం కేఎస్ లక్ష్మణరావును కలిసి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నాయకులు పులి ప్రేమ్ కుమార్, నాగరాజు, ప్రమోద్, సాయి, షైనీ, మేఘన, స్రవంతి, జోష్ణ, హవీలా, స్వాతి, రవితేజ, నరేష్, అనుదీప్ తదితరులు ఉన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్‌ను ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించడంలో భాగంగా బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా 'మా నమ్మకం నువ్వే జగన్'పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిపై ప్రజలకు పూర్తి స్థాయిలో తెలిపేలా 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో ఇంటింటికి హాజరై ప్రభుత్వ కార్యక్రమాలను వివరించనున్నట్లు చెప్పారు. తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా ఉన్నారు.

150 మందికి ఉచిత వైద్యం

విశాలాంధ్ర-తాడికొండ: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తాడికొండ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 150 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రధానంగా బీపీ, షుగర్, చర్మ వ్యాధులు, గుండె, నరాలు, బ్రెయిన్, కీళ్ల నొప్పులు మొదలైన వ్యాధులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్స్ జ్యోతుల మురళీకృష్ణ, ఎస్.సునీల్, బి.వంశీ, బి.హర్ష, వైద్య సిబ్బంది, చర్చి పెద్దలు ఉండవల్లి సుధాకర్, నూతక్కి యశోద రావు, నూతక్కి సాంబయ్య పాల్గొన్నారు.

9న సూపర్ క్వీన్-2 ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు: సూపర్ క్వీన్-2 ఈ నెల 9వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు సినీనటి కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా జీ తెలుగులో ప్రారంభంకానున్నది. ఈ రెండో సీజన్‌లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతో పాటు తన డ్యాన్స్‌తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీపడనుంది. ప్రతిభ, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం గల ఈ పదిమంది మహిళామణులు తామేంటో నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ మాచిరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు.

2024లో వైసీపీదే గెలుపు: అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: వచ్చే ఎన్నికల్లో వైసీపీని, ముఖ్యమంత్రి జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము లేక ప్రతిపక్షాలన్నీ ఏకమై మూకుమ్మడిగా పోటీ చేసినా 2024లో వైసీపీదే గెలుపు తధ్యమని ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సచివాలయాల కన్వీనర్ల సమావేశం పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ అధ్యక్షతన బుధవారం పట్టాభిపురంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీ ఖానాలో జరిగింది. సమావేశంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు (డైమండ్‌బాబు), మిర్చియార్డు ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ నేతలు బందా రవీంద్రనాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతామందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాధుల సమస్యను పరిష్కరిస్తా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్ బాబు గుంటూరు నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా దళిత క్రైస్తవులకు సమాధుల తోటల సమస్య తీవ్రంగా ఉందని, గత సంవత్సరం పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, అయితే దీంతో ఎమ్మెల్సీలో డొక్కా మాణిక్య వరప్రసాద్ చేత సమస్య ప్రస్తావించడం జరిగింది. తత్ఫలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఏయే గ్రామాల్లో సమాధుల తోటల సమస్య ఉన్నదో...ఎంత భూమి కావాల్సి ఉందో ఎస్టిమేషన్ కోసం జీఓను విడుదల చేశారు. అందుకు ముఖ్యమంత్రికి డాక్టర్ రాజసుందర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గుంటూరు నగరంలో ఉన్న సమాధుల తోటల సమస్యను తక్షణమే పరిష్కరిస్తానన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో మేడిది బాబురావు, తిప్పాబత్తుని గోవిందు తదితరులు ఉన్నారు.

మహిళలకు ఆర్థిక చేయూత ఆసరా

విశాలాంధ్ర-తాడికొండ: మహిళలకు ఆర్థిక చేయూతను అందించే లక్ష్యంతోనే ఆసరా పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఆసరా పథక చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి, జడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, ఎంపీడీవో బిక్కు మహేష్ బాబు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

మెగా డీఎస్సీ ప్రకటించి న్యాయం చేయాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుభాని

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గత నాలుగు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది బిఈడి, టిటిసి చదివిన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని తెలిపారు.

గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేస్తున్న సమయంలో మెగా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తానని నిరుద్యోగులకు మాటిచ్చారని, ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలయినా ఒక్క డీఎస్సీ ప్రకటన రాకపోవడంతో వయోపరిమితి మించిపోయి నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని సుభాని అన్నారు. గురువారం చిలకలూరిపేటలో జరిగే సభలోనైనా ముఖ్యమంత్రి మెగా డీఎస్సీ ప్రకటిస్తారని నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారని, మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయ పీఈటి పోస్టు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న నేపథ్యంలో మెరుగైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయ, పిఈటి పోస్టులు భర్తీ చేయడం ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్య అందించే అవకాశం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా 50వేల పైగా ఉపాధ్యాయ పోస్టులు ఆంధ్రప్రదేశ్లో ఖాళీగా ఉన్నాయని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీలపై స్పష్టత ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురైతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వము అనుకున్న 100శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యం నెరవేరాలంటే ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ, పిఈటి పోస్టులు భర్తీ చేయడమే ఏకైక మార్గం అని అన్నారు.

సీఎన్ఆర్‌రావుతో ఎస్ఆర్ఎం ఆచార్యుల భేటీ

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రొ-వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణ రావుతో పాటు పలువురు ప్రొఫెసర్లు బుధవారం బెంగళూరులోని ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త 'భారత రత్న' సీఎన్ఆర్ రావుతో భేటీ అయ్యారు. బెంగళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్(జేఎన్సీఏఎస్ఆర్) కార్యాలయానికి వెళ్లిన ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లు ఆయనతో సమావేశమై తాము చేపట్టిన, భవిష్యత్ రీసెర్చ్ ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో గత ఐదు సంవత్సరాల రీసెర్చ్ ప్రగతిని సీఎన్ఆర్ రావు ప్రశంసించారు. యూనివర్సిటీని నేషనల్ మిషన్‌తో అనుసంధానం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలను అందించారు. పరిశోధక ప్రాజెక్టులపై దృష్టి సారించాలని, విద్యార్థులకు లేబొరేటరీలు, అవసరమైన నిధులను సమకూర్చాలని సీఎస్ఆర్ రావు సూచించారు. నారాయణరావు శాలువాతో శాస్త్రవేత్త సీఎస్ఆర్ రావును సత్కరించి జ్ఞాపికను అందజేశారు. వర్సిటీ అధ్యాపకులు పాల్గొన్నారు.

వైసీపీ విధానాలను తిప్పికొడదాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ముఖ్య మంత్రి జగన్ నాలుగేళ్ల పరిపాలనలో రాష్ట్రం ఎంతో విధ్వంసమైందని నాదెండ్ల మండల టీడీపీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ చెప్పారు. పార్టీ సమీక్ష సమావేశాలలో భాగంగా, నాదెండ్లలోని టీడీపీ కార్యాలయంలో నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. వైసీపీ అరాచక విధానాలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కేజీబీవీల్లో సీబీఎస్ఈ సిలబస్

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో సిలబస్‌ను స్టేట్ నుంచి సెంట్రల్‌కు మార్చినట్టు పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కేజీబీవీలలో సీబీఎస్ఈ సిలబస్ బోధించనున్నట్టు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశాల కోసం ఈ నెల 17వ తేదీ చివరి తేదీగా నిర్ణయించినట్టు తెలిపారు. కేజీబీవీలలో 6వ తరగతితో పాటు ఇంటర్మీడియట్‌లో చేరాలనుకునే వారు 17వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండలో కేజీబీవీ స్కూల్స్ ఉన్నాయని దరఖాస్తు చేసుకోవడం ద్వారా సమీప ప్రాంతాల్లో సీట్లు పొందే అవకాశం ఉందన్నారు. వీటితో పాటు 7, 8, 9 తరగతుల్లో కూడా కొన్ని ఖాళీలున్నాయని తెలిపారు. వాటి ఆధారంగా విద్యార్థులు సీట్లు పొందే అవకాశముందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అక్రమ మద్యం విక్రేత అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలోని గుంటూరు బస్టాండ్ వద్ద అక్రమ మద్యం బాటిళ్లు కలిగి ఉన్న బాపట్ల జిల్లా అమృతలూరు మండలం బోడపాడు గ్రామానికి చెందిన అమర్తలూరు సాంబశివరావు ను బుధవారం పొన్నూరు అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అర్బన్ సీఐ మాతంగి బాబి వివరాల ప్రకారం సాంబశివరావు వద్ద మద్యం బాటిళ్లు ఉన్నాయన్న సమాచారంతో ఎస్ఐ రామబ్రహ్మం, హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు, కానిస్టేబుల్ పోతురాజు, సుబ్బారావు అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద 29 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. సాంబశివరావు పై కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ బాబి తెలిపారు.

పది ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో పది ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి అయిన సంఘటన బుధవారం జరిగింది. పొలాలకు వెళ్ళిన రైతులు, కూలీలు ఆ పొలాల నుండి పెద్ద ఎత్తున మంటలు రావడం గమనించి రైతులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దగ్గరలో ఉన్న మేజర్ కాలువ నుండి నీళ్ళు తెచ్చి మంటలు ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అనంతరం నరసరావుపేట నుండి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ సంఘటనకు పాల్పడి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో పొలాల్లో కోసిన మొక్కజొన్న కండెలు పూర్తిగా కాలిపోయాయి. గ్రామానికి చెందిన షేక్ ఖాశింకి చెందిన 2 ఎకరాలు, కంభంపల్లి కోటేశ్వరరావుకు చెందిన 5 ఎకరాలు, మరి కొంతమంది రైతుల పొలాల్లో వేసిన మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. సుమారు 4లక్షల రూపాయలకు పైగా పంట నష్టం జరిగిందని వారు వాపోయారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట కొంత మేర దెబ్బ తినగా, అగ్నిప్రమాదం వలన పూర్తిగా దెబ్బతిన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: బొల్లా

విశాలాంధ్ర-బొల్లాపల్లి: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడు కోరారు. ఆసరా పథకం మూడో విడత సంబరాలు బుధవారం మండల కేంద్రమైన బొల్లాపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. మండల పరిధిలోని 770 గ్రూపుల సంఘాలకు మంజూరైన ఐదు కోట్ల 24 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని కొండవీడు గ్రామానికి చెందిన కొండముది మరియమ్మ (70) బుధవారం సాయంత్రం గడ్డిమందు తాగి అదేరోజు రాత్రి తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు యడ్లపాడు పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతురాలి కుమారుడు కొండముది నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. బీపీ, షుగర్ తదితర అనారోగ్య సమస్యలను తన తల్లి ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

జగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-పొన్నూరు: భారత మాజీ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పొన్నూరు నియోజవర్గం చేబ్రోలులో జన సేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అణగారిన వర్గాల జాతి అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువ లేనివని అన్నారు. జగ్జీవన్ రామ్ దేశంలో సమూల మార్పులకు తనవంతు కృషి చేశారన్నారు. పొన్నూరు మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి మేకల రామయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు నాగిశెట్టి కృష్ణయ్య, గట్టుపల్లి సుజిత్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు ఏం సాధించారని చెప్పుకుంటారు? ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం ప్రారంభించేందుకు చిలకలూరిపేట నియోజకవర్గానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలపై ప్రత్తిపాటి ముఖ్య మంత్రిని ప్రశ్నించడం జరిగింది. మాట తప్పనుమడమ తిప్పను అని కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చాక మాట తప్పుడు మడమ తిప్పుడు ధోరణిలో పాలన సాగిస్తున్నారని తెలిపారు. నాడు ఎన్నికల హామీలలో చిలకలూరిపేట ప్రజలకు ఇస్తానన్న ఆటోనగర్ హామీ ఏమైందని, ఇళ్లు ఉచితంగా ఇస్తానన్న హామీ ఏమైందిని, యడవల్లి దళితులకు ఇస్తానన్న పట్టాల హామీ ఏమైందని తదితర అంశాలపై సీఎం జగన్‌కు ప్రత్తిపాటి బహిరంగ లేఖలో ప్రస్తావించారు.

ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ వ్యాపారి దివస్ తాజా ఎడిషన్ ప్రారంభం

గుంటూరు: స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బి ప్లాట్‌ఫారమ్‌గా అయిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్, తన సభ్యులకు పొదుపు, లాభాలను వేగవంతం చేసే లక్ష్యంతో కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ అయిన 'వ్యాపారి దివస్'ని ప్రారంభించామని ప్రకటించింది. ఈనెల మూడు నుంచి 9వ తేదీ వరకు లైవ్ అవుతోంది. ఈ క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ స్టోర్‌లు, ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, మొబైల్ అప్లికేషన్‌లలో స్టేపుల్స్, పర్సనల్, హెూమ్ కేర్, ఫుడ్, పానీయాలతో సహా అనేక వర్గాలలో అద్భుతమైన డీల్‌లను అందిస్తుంది.

శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో రెండో సీజన్ ప్రారంభం

గుంటూరు: శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో అనే తన జాతీయ విద్య, ఆవిష్కరణ పోటీ రెండవ సీజన్ కోసం ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ వారి స్టార్టప్ హబ్, ఫౌండేషన్ ఫర్ ఇనోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ఫర్, ఐఐటి ఢిల్లీలతో భాగస్వామ్యాన్ని శామ్సంగ్ ఇండియా ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారో ద్వారా శామ్సంగ్, భారతదేశపు యువతలో ఆవిష్కారణాత్మక ఆలోచనా సంస్కృతిని, సమస్యా పరిష్కార సంస్కృతిని పెంపొందించటానికి సంకల్పించింది. ఎలక్ట్రానిక్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రెటరీ అల్కేష్ కుమార్ శర్మ, శామ్సంగ్ నైఋతి ఆసియా ప్రెసిడెంట్ అండ్ సిఇఒ జాన్ బుమ్ పార్క్ తదితర ప్రముఖుల సమక్షంలో శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో రెండవ సీజన్ను ప్రారంభించారు.

అమరావతిని సందర్శించిన కాకినాడ ఆర్జేడీ

విశాలాంధ్ర-అమరావతి: రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(ఆర్జేడీ) జి.నాగమణి కాకినాడ బుధవారం అమరావతిని సందర్శించారు. ఈ ప్రాంతంలో చారిత్రక ప్రదేశాలైన ధ్యానబుద్ధ, పురావస్తు ప్రదర్శనశాలలను సందర్శించి అక్కడున్న శిల్ప సంపదను చూసి వాటి ప్రాశస్త్యంను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమరేశ్వర స్వామి, సత్యసాయి ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆమె వెంట ఎంఈఓ మేడా శ్రీనివాసరావు, రెబ్బా ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-వినుకొండ: బాబు జగ్జీవన్ రామ్ దేశ ప్రజల స్వేచ్ఛ కోసం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అణగారిన వర్గాల గొంతుకను ప్రజాప్రతినిధుల సభలో వినిపించిన దళితనేతగా పేరొందారని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద కల ఆయన విగ్రహానికి సీపీఐ వినుకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సాగర్ బాబు, నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, రాయబారం వందనం, పేరు బోయిన మార్కు, శశి కుమార్, సోడాల సాంబయ్య రమణయ్య మల్లికార్జున, దానియేలు, ఏసు, మౌలాలి, సుభాని తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ అధ్వర్యంలో జీవీ ఆంజనేయులు, అధ్యక్షుడు పీవీ సురేష్ బాబు,పల్లమీసాల దాశయ్య,పలేపోగు బాల గురవయ్య,దాసరి కోటేశ్వర రావు, పూండ్ల నరసింహారావు,కట్టెం పుడి బర్నా,రాంబాబు,పెమ్మసాని నాగేశ్వర రావు, షమిమ్ ఖాన్,గోరంట్ల హనుమంతురావు, గంగినెని ఆంజనేయులు,గడిపూడి విశ్వనాథం,వజ్రాల కృష్ణరెడ్డి, ముత్తినేని ఏడుకొండలు, అయుబ్ ఖాన్,బొట్ల అంజయ్య, బచ్చు అంజిరెడ్డి,మీసాల మురళీ కృష్ణ యాదవ్, సౌదాగర్ జానీ భాష, సిద్ధరపు ఫరీద్,న్యాయవాదులు పొట్లూరి సైదారావు,యూత్ జానీ,బత్తుల గోవిందరాజులు ఇంకా పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. బీజేపీ, వైసీపీ, బీసీ సంఘం అధ్వర్యంలోనూ జయంతి ఘనంగా జరిగింది. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్వర్యంలోనూ జయంతి ఘనంగా జరిగింది.

నాదెండ్ల: నాదెండ్ల మండలం కేంద్రంలో డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా ఎంమ్మార్పీఎస్ కన్వీనర్ అద్దంకి బాబు మాదిగ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి కోటేశ్వరరావు, మంద కృష్ణ, తానికొండ హర్ష, తానికొండ ఫణి, గుడిమెట్ల శివ, బిరుదు యెహెూషువ, ప్రత్తిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దుగ్గిరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు స్టేషన్ సెంటర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుగ్గిరాల మండల ఎస్సీ సెల్, యువత కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర వాణిజ్య విభాగ కమిటీ సభ్యులు గూడూరు వెంకటరావు, సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, అధ్యక్షులు పినపాటి కరుణకర్, దేవరపల్లి చంటి, గండుకోటి యాదవ్, తాళ్ళ అశోక్ యాదవ్, మేళం ఆనంద్, నూకతోటి రవి తదితరులు పాల్గొన్నారు.

కారంపూడి: పట్టణంలోని పాత బ్యాంకు సెంటర్‌లో దళిత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక షఫీ, సీఐ దార్ల జయ కుమార్ పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ రామావత్ర ప్రమీలభాయి తేజానాయక్, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అక్బర్, మండల వైసీపీ అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, నాయకులు పాతూరి రామిరెడ్డి, చెన్నకేశవ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా ప్రసాద్, ఆశం విజయభాస్కర్ రెడ్డి, చింతల శ్రీను, దళిత నాయకులు మిద్దెపోగు విజయ్, మర్రి శేషయ్య, పంచాయతీ వార్డ్ సభ్యులు కాలే రాంబాబు, కోరే సత్యం, కాల్వ ప్రభుదాసు, కాల్వ చిన్నబాబు, కోట నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందం ప్రకారమే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని కోసం తాము భూములు ఇచ్చినప్పుడు ఒప్పందం ప్రకారమే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని అమరావతి జేఏసీ నేత ధనేకుల రామారావు అన్నారు. బుధవారం వెలగపూడిలోని అమరావతి జేఏసీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనేకుల రామారావు మాట్లాడుతూ రాజధానిలో ఉన్న పేద వారికి 5400 టిడ్కో గృహాలు ఇవ్వగా ఈ ప్రభుత్వం కనీసం వాటిని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లకు సీఆర్డీఏ భూములను అప్పగిస్తే.. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చి అభివృద్ధి జరిగితే వారికి నివాసం ఎక్కడ కల్పిస్తారన్నారు. అమరావతి జేఏసీ నేత పులి చిన్న మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గుండాలైన 54 వేల మందిని వేర్వేరు జిల్లాల నుంచి తీసుకొచ్చి రాజధానిలో ఇళ్ల స్థలాలను కేటాయించి రైతులపై దాడులు చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వారికి ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇక్కడే ఓట్లు పుట్టించి అమరావతిలో అలజడి సృష్టించడానికి పన్నాగం పన్నారన్నారు. అమరావతిలో ఉన్న నిజమైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే తాము స్వాగతిస్తామని తెలిపారు. అంతే తప్ప సీఆర్డీఏ పరిధిలో ఇతర జిల్లాల వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సీఎం జగన్ ఎన్ని కుట్రలు చేసినా న్యాయం స్థానం వద్దే తేల్చుకుంటామని స్పష్టం చేశారు. దళిత జేఏసీ అమరావతి కన్వీనర్ గడ్డం మార్టిన్ మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో ఒక్క ఇటుక కూడా పెట్టకుండా ఆర్5 జోన్ అని చెప్పి వైసీపీ గుండాలకు రాజధానిలో భూములు ఇవ్వాలనుకుంటున్నారన్నారు. దళిత బహుజన జేఏసీ కన్వీనర్ చిలకా బసవయ్య మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో 54 వేల మందికి ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు వారి సొంత గ్రామాల్లో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని మండిపడ్డారు. జగన్‌మోహన్ రెడ్డి సంస్థల్లో పనిచేసే వారికి గిఫ్ట్‌గా రాజధాని అమరావతిలో సెంటు భూమి ఇస్తున్నాడని అన్నారు.

సావిత్రి మృతి బాధాకరం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకురాలు సంధ్యపోగు సావిత్రి(50) అనారోగ్యముతో బుధవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సావిత్రి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. సావిత్రమ్మ కుటుంబ సభ్యులు వైసీపీ అభివృద్ధికి కృషి చేశారని, ఆమె మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల వైసీపీ కన్వీనర్ చిలకా చంద్రయ్య, జడ్పీటీసీ సభ్యులు తుమ్మ విజయ ప్రతాప రెడ్డి సాయి రెడ్డి, ఎంపీపీ రజిని కృష్ణానాయక్, షేక్ అల్లాబక్షి, అంబటి నారాయణ, నెల్లూరు చంద్రబాబు, నాయకులు తుడుము రాజారావు తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

C.R.I.P.NO: 38/2021

గాదె సుబ్బారెడ్డి - పిటీషనరు

వర్సెస్

సంగాని రామాంజనేయులు వగైరా - రెస్పాండెంట్లు

టు, ఆర్ 1 : సంగాని రామాంజనేయులు తండ్రి వెంకట్రామయ్య సాకిన్ పిడుగురాళ్ళ టౌన్ & మండలం

పై నెంబరులో ఆర్-1 ని ఇన్‌సాల్వెంట్‌గా నిర్ణయించమని కోరుచూ పిటిషను దాఖలు చేసి కొనియుండగా 1వ రెస్పాండెంటుకి నోటీసు నిమిత్తం ది.13-04-23న వాయిదా అయివున్నది. కావున సదరు తేదీన ఆర్-1 అయిన సంగాని రామాజంనేయులు స్వయంగా లేదా తన అడ్వకేట్ ద్వారా ఉదయం 10.30గం.లనుండి పై వారి కోర్టులో హాజరై తన ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల అతని పరోక్షమందు కేసు తీర్మానించబడును.

వాయిదా తేది : 13-04-2023

(బై కోర్టు ఆఫ్ ఆర్డరు)

యతిరాజు వెంకటేశ్వర్లు

అడ్వకేట్ గురజాల - 522415

సెల్ : 7981373694.

అవినీతిలో పొన్నూరు మున్సిపాలిటి

విశాలాంధ్ర-పొన్నూరు: వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పొన్నూరు మున్సిపాలిటీ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని సంగం డైరీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు అవినీతికి తెరలేపారని ఆయన దుయ్య పట్టారు. అధికారంలోకి రాకముందు చెప్పిన దానికి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా తేడాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ప్రజా సమస్యల్ని తుంగలో తొక్కి తన సొంత సంపాదనకే పెద్ద పీట వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. 14, 15 ఫైనాన్స్ నిధులను దుర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని ఆయన విమర్శించారు. తద్వారా ఆ డబ్బును స్వాహా చేస్తున్నారని ఆయన విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ విభాగం అధికారులు ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతూ ప్రతిపాదనలు తుంగలో తొక్కి ఇష్టానుసారం పనులు చేపట్టడం ఏమిటని ఆయన నిలదీశారు. ఎక్కడైనా నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు గద్దల్లా వాలిపోతున్నారని వారి వద్ద నుండి దోపిడీకి పాల్పడుతున్నారని అడ్డుకునే నాధుడే లేడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ధనాన్ని ఎమ్మెల్యేకు దోచిపెడుతున్న మున్సిపల్ కమిషనర్ వివిధ కార్యాలయాల అధికారుల వద్ద నుండి ప్రజాధనాన్ని తిరిగి రాబట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పొన్నూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ఆకుల సాంబశివరావు, ఎద్దు సోంబాబు, తానికొండ లక్ష్మి నారాయణ చౌదరి, అనిశెట్టి వీరబాబు, పిన్నమనేని కోటేశ్వరరావు, తట్టా బుల్లయ్య, అలపర్తి చంద్ర మోహన్, శిలార్ బాషా, యరసాని శ్రీరామ మూర్తి, పఠాన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-రెంటచింతల: మొట్టమొదటిసారిగా రెంటాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రెంటచింతల మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం రూ.60 వేల వ్యయంతో చలివేంద్రం నిమిత్తం వైసీపీ నాయకులు పేరం లక్ష్మారెడ్డి ఏర్పాటు చేసిన 3 కరెంట్ ఫ్రిజ్‌లను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి కార్యక్రమం ఎప్పుడూ చేపట్టలేదని, ఇంత వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ మూడు చలివేంద్రాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఇటువంటి కార్యక్రమం ఏర్పాటుచేసిన లక్ష్మారెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇగుటూరి శ్రీనివాస రెడ్డి, పేరం శివారెడ్డి, పెద సీతారెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, పేరం జనార్దన్ రెడ్డి, పమ్మి గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలర్జీతో ప్రజలు ఆందోళన

విశాలాంధ్ర-పెదకూరపాడు : స్థానిక 6, 7 వార్డులలో నివాసం ఉంటున్న ప్రజలు ఎలర్జీతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఎస్.ప్రియాంక ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది బుధవారం గృహాలను సర్వే చేసి 18 మందికి ఎలర్జీ ఉన్నట్లు గుర్తించారు. వారికి టాబ్లెట్లు, ఆయింట్‌మెంట్ అందించారు. ఈ గృహాల దగ్గర ప్రైవేటు ఖాళీ స్థలములలో ఎక్కువగా పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు ఉండడం వలన బొచ్చు పురుగులు రావడం జరిగిందని దీనిని వలన ప్రజలకు ఎలర్జీ, దద్దురులు వస్తున్నాయని వైద్య సిబ్బంది గుర్తించారు. పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీవోకి, పంచాయతీ కార్యదర్శికి, వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ ఎస్.విజయ్ కుమార్, ఎంపీహెచ్ఎస్ కె.దిలీప్ కుమార్, సీహెచ్ఓ లావణ్య, ఏఎన్ఎం మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వినుకొండ: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలుకొని పేద దళిత మైనారిటీ వర్గాల పైన దాడులు పెరిగిపోయాయని డీహెచ్‌పీఎస్ పల్నాడు జిల్లా కన్వీనర్ బూదాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో జరిగిన డీహెచ్‌పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని తీర్మానించి ఏప్రిల్ 11వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించాలని తలపెట్టారని, దాంట్లో భాగంగా పల్నాడు జిల్లా దళిత బలహీన మైనారిటీ వర్గాల రౌండ్ టేబుల్ సమావేశం వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో గురువారం నిర్వహించనున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదంచేయాలని కోరారు. పి. వెంకటేశ్వర్లు, శశి కుమార్, పేరి పోగు మార్కు, మల్లికార్జునరావు, షేక్ సైదా, షేక్ మీరావలి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి పురపాలక సంఘ కార్యాలయము

ఇ.ఓ.ఐ.నోటీసు నెం.2/2022-23 తేది : 04-04-2023

ఆసక్తి వ్యక్తీకరణ నోటీసు (ఇ.ఓ.ఐ)

సత్తెనపల్లి పురపాలక సంఘము పరిధిలోని 1 నుండి 30 వార్డులలో మున్సిపల్ నిధులు మరియు వివిధ ప్రభుత్వ నిధులతో చేపట్టబడు సివిల్ మరియు సాధారణ అభివృద్ధి పనుల నాణ్యతను పరీక్షించి నివేదికలు ఇచ్చుటకు 3వ పార్టీ క్వాలిటీ కంట్రోల్ కన్సల్టెన్సీ ఎంపిక నిమిత్తము కన్సల్టెన్సీ సర్వీసుల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి వ్యక్తీకరణ తెలుపవలసినదిగా నిష్ణాతులైన కన్సల్టెన్సీ ఏజెన్సీ వారిని కోరడమైనది.

1.	టెండరు షెడ్యూల్ చెల్లించుటకు ప్రారంభ తేది	ది.06-04-2023 ఉ.గం.10.00ల నుండి
2.	టెండరు షెడ్యూల్ మరియు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేది	ది.17-04-2023 సా.గం.4.00ల వరకు
3.	టెండరు షెడ్యూల్ దాఖలు పరచుటకు ఆఖరుతేది	ది.17-04-2023 సా.గం.4.00ల వరకు
4.	టెండర్లు తెరచు తేది మరియు సమయం	ది.18-04-2023 సా.గం.4.30లకు

ఇంకనూ ఏమైనా సాంకేతిక అంశముల కొరకు పురపాలకసంఘు కార్యాలయములోని ఇంజనీరింగ్ విభాగమునందు సంప్రదించగలరు.

కమిషనరు
సత్తెనపల్లి పురపాలక సంఘం

ఆసరా మూడో విడత కార్యక్రమం

విశాలాంధ్ర-చీరాల: ఆసరా మూడవ విడత క్రింద 13,69 కోట్లు చీరాల మండలంలో రుణమాఫీ జరిగిందని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు.బుధవారం చీరాల విఆర్ఎస్ వైఆర్ఎన్ కళాశాలలో వైఎస్ ఆర్ కెపి ఆధ్వర్యంలో ఆసరా మూడవ విడత కార్యక్రమం ఏపీఎం సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పని చేసేవారు కాబట్టి ఇలాంటి ఉన్నత ఫలితాలు వస్తాయని అన్నారు. తదనంతరం మహిళలు ఏర్పాటు చేసిన ముష్పై స్టాల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, మల్లి వైష్ణవి,ఆర్డిఓ సరోజిని,తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్, మండల అభివృద్ధి అధికారి నేతాజీ,వైసీపీ నాయకులు కావురు రమణా రెడ్డి,నాదెండ్ల కోటేశ్వరరావు,బుర్ల మురళి,సాంబశివరావు, వెంకటేశ్వర్లు, అంకాల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోన రఘుపతి వ్యాఖ్యలపై దుమారం

విశాలాంధ్ర బ్యూరో-బాపట్ల: బాపట్ల జిల్లా తొలి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా బాపట్లలో రైస్ మిల్లర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సభలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల లోక్‌సభ స్థానాన్ని ఎస్సీ రిజర్వు చేయటం దురదృష్టకరం చారిత్రక తప్పిదమని చేసిన వాఖ్యలు నియోజకవర్గ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి.రాజకీయ పార్టీలు, దళిత సంఘాల నేతలు బుధవారం ఎమ్మెల్యే కోన వాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పట్టణంలో అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ఇంటిని ముట్టడిస్తామని దళిత సంఘాలు హెచ్చరించాయి. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవరాజ్ మాట్లాడుతూ అత్యధిక ఓటర్లు ఉన్న బాపట్ల నియోజవకవర్గంలో ఎస్సీ ఓట్లు చేత గెలుపొంది బాపట్ల లోక్‌సభ స్థానాన్ని జేడీ శీలం స్వార్ధం కోసం ఎస్సీ రిజర్వు చేశారని మాట్లాడటం కుల వివక్ష వెళ్లగక్కావని తెలిపారు. బేషరతుగా క్షమాపణ చెప్పి చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోకుంటే ఇళ్లు ముట్టడించటంతో పాటు బాపట్లలో ఎక్కడ తిరగనివ్వ కబడ్దార్ కోన అంటూ సవాలు విసరిరారు. మీలా ప్రతి పనికి కమీషన్‌లు తీసుకున్న వ్యక్తి కాదు జేడీ శీలం అనే విషయం గుర్తించుకోవాలని తెలిపారు. అధికార అహంకారంతో పోలీసులు ఉన్నారని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావని గుణపాఠం చెప్పేరోజు దగ్గర్లోని ఉందన్నారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తానికొండ దయాబాబు మాట్లాడుతూ దళిత ఓట్లతో గద్దెనెక్కి దళిత జాతిని కించపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యే కోన రఘుపతిపై జాతీయ ఎస్సీ కమీషన్‌కు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అధికారం అహంకారంతో నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని తెలిపారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోన భయంకరమైన మనువాద దోరణ కల్గి సమాజానికి చీడపురుగులా వ్యవహరిస్తున్నారన్నారు. రెండు వేల ఓట్లు ఉన్న నీకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకతాటిపై రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేస్తే నీకు ఓట్లు వేసింది దళితులే గుర్తులేదా అని ప్రశ్నించారు. తక్షణమే రాజీనామ చేసి రాజకీయ సన్యాసం తీసుకోవాలని తెలిపారు. బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణచైతన్య మాట్లాడుతూ దళిత ఓట్లతో అధికారం చేపట్టి దళితలపై చులకన భావంతో మాట్లాడిన నిన్ను దళితులు ఛీకోట్టే రోజు అతి దగ్గర్లోనే ఉందన్నారు. దమ్ము ధైర్యం ఉంటే పదవికి రాజీనామా చేయాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. మాజీ ఎంపీపీ దాసరి యోహోను మాట్లాడుతూ దళితులు లోక్‌సభలో కూర్చోకూడదా కేవలం అగ్రవర్ణాలు మాత్రమే ఉండటమే నీ ఉద్దేశ్యమా మాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులు ప్రకారమే ఉంటున్నామని నీలోని కులపైత్యాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. ఉన్నత చదువులు చదివి కేంద్రమంత్రి చేసిన జేడీ శీలంపై చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే కోన ఇంటిని ముట్టడిస్తామని తెలపారు. వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ ముప్పిరి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ కోన వాఖ్యలతో దళితులపై ఉన్న కపట ప్రేమ స్పష్టంగా కనపడిందన్నారు. దళిత ద్రోహిగా వ్యహరిస్తున్నారని కోన ఇంటిని ముట్టడించనున్నట్లు తెలిపారు. కోన చేసిన వాఖ్యలను సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు మాట్లాడుతూ 3 వేల ఓట్లు కూడా లేని కోన రఘుపతి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపింస్తే దళితుల ఆత్మాభిమానం దెబ్బతినేలా మాట్లాడావన్నారు. వెంటనే జమ్ములపాలెం ఫ్లైఓవర్ దగ్గర ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాదాలకు పాలాభిషేకం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం కోన ఇంటిని దళిత సంఘాలతో కలిసి ముట్టడించనున్నట్లు తెలిపారు. మీడియా కార్యక్రమంలో వీసీకే పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగులగడ్డ చంద్రశేఖర్, చింతా కిషోర్, నూతలపాటి అరుష్, పఠాన్ రాజేష్, దొనేపూడి ప్రసన్నకుమార్, బక్కా రోశయ్య, కొచ్చర్ల వినయ్, దాసరి లక్ష్మి, దండు రేణుక, చింతా బాబురావు,రవి తదితరులున్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-అద్దంకి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని చక్రాయ పాలెం గ్రామంలో రూ 21లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని బుధవారం కృష్ణచైతన్య ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, వ్యవసాయాధికారి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-అద్దంకి: ద్విచక్రవాహనం నుంచి జారిపడి వ్యక్తి గాయపడిన సంఘటన అద్దంకి రేణింగవరం రోడ్డ నందు బుధవారం చోటు చేసుకుంది.అద్దంకి రాజీవ్ కాలనీకి చెందిన గోసాల శివ బుధవారం గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనంపై ఎక్కి రేణింగవరం పోవుచుండగా మార్గ మధ్యలో వెనుక కూర్చున్న శివ జారిపడటంతో ముఖానికి,చేతులకు గాయాలయ్యాయి.క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 సిబ్బంది అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సాహిత్యం మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడుతుంది

విశాలాంధ్ర-బాపట్ల: సాహిత్యం మంచి సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమకున్న సమయంలో కొంత సమయాన్ని పుస్తకాలు చదవడానికి ఉపయోగించాలని సూచించారు. సాహిత్యం తెలుగు భాష అభివృద్ధికి తోడ్పడడమే కాక సామాజిక విలువలను నేర్పిస్తుందన్నారు.వైఎస్సార్ కడప జిల్లా కాశినాయన మండలం రంపాడు పాపిరెడ్డిపల్లెకుకు చెందిన రచయిత, బాపట్ల జిల్లా సాక్షి బ్యూరో ఇంచార్జ్ బిజివేముల రమణారెడ్డి రాసిన ఏటిజేడలు పుస్తకాన్ని మంగళవారం సాయంత్రం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బా రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత బిజివేముల రమణారెడ్డిని అభినందించారు. సాహిత్య సేవలో ముందుకు సాగాలని కోరుకున్నారు. ఆ దిశగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాక్షించారు.

సర్పంచి కుమారుడికి గాయాలు

విశాలాంధ్ర-జె.పంగులూరు: జాతీయ రహదారిపై బైటమంజులూరు బస్ స్టాప్, హెరిటేజ్ డైరీ మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైటమంజులూరు సర్పంచి కుమారుడుతో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ నలుగురిని హైవే అంబులెన్స్ ద్వారా ఒంగోలు ప్రభుత్వ హాస్పటల్ కు తరలించినట్లు పంగులూరు ఎస్సై తిరుపతిరావు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బైటమంజులూరు సర్పంచ్ చక్రవరం రుక్మిణి తిరుమలరాజు కుమారుడు ప్రసాదరాజు, మరో వ్యక్తి సాయి రాజు లు ముప్పవరం నుండి మోటార్ సైకిల్ పై బైటమంజులూరు వెళుతున్నారు. వారి వెనుక కొండమంజులూరు గ్రామానికి చెందిన గుంజి గోపి ,పల్లపు వెంకటకృష్ణ లు మరో మోటార్ బైక్ పై వెళుతున్నారు. జాతీయ రహదారిపై హెరిటేజ్ డైరీ దాటిన తరువాత వెనుక వస్తున్న బైకు ముందు వెళ్తున్న బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రెండు బైకులు మీద ఉన్నవారు కింద పడిపోయారు. నలుగురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పంగులూరు ఎస్సై తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థానికులను అడిగి విషయాలను సేకరించారు. గాయపడిన నలుగురిలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిసింది.

హాజరుపట్టీలో అవకతవకలు

విశాలాంధ్ర-యద్దనపూడి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 2021-22 సంబంధించిన గ్రామాల్లో 14 గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులు సంబంధించి ఆడిట్ జరిపిన బృందాలతో సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. లోని 2021-2022 నకు సంబంధించి 605 కుటుంబాలకు వంద రోజులు పని దినాలతో నాలుగుకోట్ల రూపాయలు కూలీలకు వేతనంగా చెల్లించినట్లు తనిఖీ బృందం తెలిపింది. అదేవిధంగా పూనూరు ,యణమదల గ్రామాల్లో కూలీలకు వేసిన హాజరు పట్టీలో దిద్దుబాటులో ఉన్నట్టు తనిఖీ బృందం గుర్తించింది అదేవిధంగా పూనూరు గ్రామం తోపాటు 7 గ్రామాల్లో పనులు జరిగిన పనులు జరిగిన ప్రదేశాల్లో ఆ పనికి సంబంధించిన బోర్డును ఏర్పాటు చేయని విషయం ప్రజా వేదికలో తనిఖీ బృందం తెలియజేశారు ఈ కార్యక్రమంలో డోమ పిడి వై శంకర్ నాయక్ అధికారి జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్ ఏపీ డి భవాని భవాని ఎస్ఆర్పి చంద్రమోహన్ ఏపీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతమ్మ తల్లి తిరునాళ్ల

విశాలాంధ్ర-మార్టూరు : వేద పండితుల మంత్రోచ్చారణలు అఖిలాండ భక్తజన కోటి శరణు ఘోషల మధ్య అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మండలంలోని రాజుపాలెం గ్రామ తిరుపతమ్మ తల్లి దేవాలయం వద్ద కనులపండుగా జరిగింది. గోపయ్య స్వామి సమేత తిరుపతమ్మ తల్లి తిరుణాల మహోత్సవం బుధవారం అత్యంత ఘనంగా జరిగింది. తిరుణాళ్ళ సందర్భంగా దేవతామూర్తులను పూలమాలలు,విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఉదయం నుండి భక్తులు భారీగా దేవాలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రెండు రోజులుగా దేవాలయంలో వేద పండితులు సీతారామాచార్యులు ఆధ్వర్యంలో హోమాలు నిర్వహిస్తున్నారు.బుధవారం ఉదయం 9 గంటలకు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేదమంత్రాలతో క్రేన్ సహాయంతో నిర్వహించారు. అనంతరం భక్తులు పంచలోహాలను పూర్ణాహుతి సందర్భంగా సమర్పించారు. ఈ సందర్భంగా వేలాది మందికి భారీగా అన్నదానం నిర్వహించారు.

నిటలాక్షేశ్వరరావుకు అవార్డు

విశాలాంధ్ర-వేటపాలెం: స్థానిక వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామం కొత్తనగర్ కు చెందిన డాక్టర్ నిటలాక్షేశ్వర రావు కొలుకులకు ప్రతిష్టాత్మక విశోకానంద పురస్కారం - 2022 ను కైవసం చేసుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ పురస్కారాన్ని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిసెర్స్ మరియు చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో అందించినట్లు తెలియ చేసినారు. డా నిటలా మాట్లాడుతూ తాను గత 16 సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విద్యను బోధిస్తూ వివిధ కళాశాలలో వివిధ హోదాలలో పనిచేశానని, తాను వ్యవసాయం, వైద్య రంగాలలో మెషిన్ లెర్నింగ్, ఐవోటీ వంటి సాంకేతిక అంశాలపై చేసిన పరిశోధనలు అంతర్జాతీయ జర్నల్స్ నందు వ్యాసాలు ప్రచురితం అయ్యాయని, భారత ప్రభుత్వం వారు రెండు పేటెంట్ లను గ్రాంట్ చేశారని తెలిపారు.

ఘనంగా బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర-బాపట్ల: బాబు జగజ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అధికారులు, రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు జగజ్జీవన్‌రాం విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపట్ల కలెక్టరేట్‌లో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రాం చిత్రపటానికి కలెక్టర్ విజయకృష్ణన్, డీఆర్వో లక్ష్మిశివజ్యోతి, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రాజదెబరో దళిత సంఘాలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగజ్జీవన్‌రాంను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు.

చీరాల: బాబు జగజ్జీవనరాం ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు వెళ్తామని దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ దుడ్డు జోసెఫ్ అన్నారు. ముక్కోణం పార్కు దగ్గరలోని జగజ్జీవన్ రావు విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జేబీ శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ దళిత హక్కుల పోరాట సమితి కో కన్వీనర్లు సిహెచ్ ప్రకాష్,బొనిగల బోస్ పిల్లి వినోద్,ఆవుల కళ్యాణి,కే పీటర్ పాల్, సిపిఐ,ఏఐటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగించినప్పుడే వారికి ఘనమైన నివాళి అని టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు.చీరాల ముక్కోణం పార్క్ సెంటర్లో ఉన్న భారతదేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబూ జగజ్జీవనరాం నూట పదహారవ జయంతి సందర్భంగా టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు,రబ్బానీ,ఆనంద్,కౌతావరపు జనార్దన్,సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల టౌన్: మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలను అన్ని పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ రాజు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు జగజ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు ఇనగలూరు మాలాద్రి నేతృత్వంలో బాబు జగజీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా జనసేన పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు మాజీ ఉప ప్రధానికి నివాళులర్పించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయం నందు, పలు ప్రభుత్వ కార్యాలయం నందు మాజీ ఉప ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బల్లికురవ: బాబు జగజ్జీవన్ రామ్ జయంతి పుష్కరించుకుని నక్కబొక్కలపాడు గ్రామంలోని ఆయన విగ్రహానికి బల్లికురవ సర్పంచి పందిరి అంజిబాబు పూలమాలవేసిన నివాళులర్పించాడు.ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కులమత బేధాలను విభేదిస్తూ సామాజిక స్పృహతో పోరాట పటిమతో అనేక ఉద్యమాలకు ఊపిరి పోసి,శాసనసభ్యులు దగ్గర నుండి మంత్రిగా దేశ ఉప ప్రధానిగా అనేక పదవులు చేసి ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానుభావుడు బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బండి గంగా ప్రసాద్,మంద వీరనారాయణ,ఎమ్మార్పీఎస్ నాగయ్య,ఎంవిఆర్ ఫౌండేషన్ మండల బాధ్యులు హరిహర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్: బాపట్ల మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్‌రాం చిత్రపటానికి ఎంపీపీ చినపోతుల హరిబాబు, ఎంపీడీవో రాదాకృష్ణ, ఈవోపీఆర్డీ పులి శరత్‌బాబు, బహుజన కెరటాల మాసపత్రిక ఎడిటర్ పల్నాటి శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని నరసాయపాలెంలో ఎంపీటీసీ దేవరపల్లి రవిబాబు, మూలపాలెంలో సర్పంచ్ బొలిమేర అనీల్, గోపాపురంలో సర్పంచ్ పుట్ల సుబ్బారావులు జగజ్జీనరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జె.పంగులూరు: భారత దేశం గర్వించదగ్గ రాజకీయ నాయకులలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ ప్రముఖుడని పలువురు కొనియాడారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, వైసీపీ నాయకులు గుడిపూడి రామారావు, నూతలపాటి వీర రాఘవులు, కార్యాలయ ఏవో తానికొండ రమేష్, సీనియర్ అసిస్టెంట్ కొర్రపాటి వేణుమాధవులు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పంగులూరులోని దళిత కాలనీలో జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉప ప్రధానిగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత యువకులు పాలపర్తి ప్రతాప్, మనోజ్, అశోక్, రంగయ్య, తాతపూడి సతీష్, అట్లూరి ధర్మేంద్ర, సుప్రీం, తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యారం వనజ, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, ఎంపీడీవో ఎలీషాబాబు, కార్యదర్శి మోడీ శ్రీనివాసరావులు బాబు జగజ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఐలాండ్ సెంటర్లో అంబేద్కర్ సేవా సమాజం గౌరవాధ్యక్షులు మందపాటి పరమానందకుమార్, కాగిత దానియేలు, అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు ధనుంజయ్, కాగిత సుభాస్‌చంద్రబోస్, యారం ఇస్సాకు తదితరులున్నారు.

రేపల్లె: మహనీయుల రాజకీయ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దళితులు రాజ్యాధికార సాధనకు నడుంబిగించాలని జైభీమ్ భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ న్యాయవాది దోవా రమేష్ రాంజీ పిలుపునిచ్చారు. భారత దేశ మాజీ ఉప ప్రధాని అభ్యుదయవాది స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన జగజీవన్ రామ్ కార్మిక శాఖ మంత్రిగా వ్యవసాయ, రక్షణ శాఖ, రైల్వే శాఖ మంత్రిగా పని చేసి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు రేపల్లె మండల కన్వీనర్ కర్ర బాబురావు నెరుసు వెంకటరావు కారుమంచి జయ ప్రసాద్ చెరుకూరి లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం సీపీఐ నిరంతరం పోరాటం

విశాలాంధ్ర-చీరాల: ప్రజల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు.బుధవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సీపీఐ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పేదల పక్షాన పోరాటం చేస్తుందని,రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఏప్రిల్ 14 నుంచి ప్రజా సమస్యలపై వామపక్షాల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పాదయాత్ర చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్,సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు,ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-భట్టిప్రోలు: అనారోగ్యం కారణంగా ఓ మహిళ చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని ఐలవరం గ్రామంలో జరిగింది. భట్టిప్రోలు ఎస్.ఐ అంబటి చంద్రశేఖర్ కదనం ప్రకారం ఐలవరం గ్రామానికి చెందిన ఉద్దంటి లక్ష్మీకాంతం (55) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. లక్ష్మీకాంతం భర్త గతంలో మృతి చెందడంతో పైడమ్మ చెరువు కు సమీపంలో ఇల్లు అద్దెకు తీసుకుని ఒంటరిగా నివాసం ఉంటుంది. షుగర్ వ్యాది అధికం కావడంతో మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి చెరువులో పడి మృతి చెందింది. బుధవారం ఉదయం స్థానికులు చెరువులో మృతదేహం ఉండడాన్ని గమనించి సమాచారం అందించగా మృతి దేహాన్ని బయటకు తీయగా లక్ష్మీకాంతంగా గుర్తించారు. మృతదేహానికి శవ పంచనాయ నిర్వహించి రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించామన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

మాట తప్పి మడమతిప్పిన జగన్‌రెడ్డి

విశాలాంధ్ర-భట్టిప్రోలు: ఎన్నికల సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలను మరచిపోయిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పి మడమతిప్పాడని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో బుధవారం రాత్రి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మోసాలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు వచ్చే పరిస్థితి లేదని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడంటే దానర్థం ఎన్నికలు తప్పకుండా వస్తామని భావించాలన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డి డబ్బు, దౌర్జన్యం, రౌడీయిజం, దొంగ ఓట్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి ఎన్నికలలో గెలవాలని వ్యూహ రచన జరుగుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఎన్నికలను ఎదుర్కొవడానికి అన్ని విదాలుగా సిద్ధంగా ఉండాలని సాయిబాబా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గేట్‌మెన్లు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-భట్టిప్రోలు: ప్రమాదాల నివారణే ధ్యేయంగా రైల్వేగేట్‌మెన్లు రైల్వే గేట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ రవీంద్రనాద్ రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన భట్టిప్రోలు లోని 277 రైల్వేగేట్‌ను బుధవారం పరిశీలించారు. ప్రత్యేక రైలులో రేపల్లె నుంచి తెనాలి వైపు వెళ్తూ భట్టిప్రోలు రైల్వే గేటులో రైలును ఆపి గేట్‌మెన్ టి. వెంకటేశ్వరరావును గేటు పర్యవేక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైలు వెళ్ళిన తరువాత ఎంత సమయం తరువాత గేటు తీస్తున్నారు. ఎంత సమయం ముందు గేటు వేయాలి, గేటు క్యాబినేట్ నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గేటు వేసిన సమయంలో ప్రజలు వాహన చోదకులు స్పందన ఎలా ఉంది ఎవరైనా వాగ్వివాదాలకు దిగుతున్నారా అలాంటి సందర్భాలు ఎవైనా సంభవించాయా తెలుసుకుని గేట్‌మెన్‌కు రవీంద్రనాద్‌రెడ్డి పలు సూచనాలు చేశారు. ఆయన వెంట డిఆర్ఎం రామకృష్ణ ఎడిఆర్ఎం శ్రీనివాస్, రైల్వే శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పాలనే ధ్యేయం

విశాలాంధ్ర-అద్దంకి: ప్రజలకు మెరుగైన పాలన అందించడమే జగనన్నే మా భవిష్యత్తు లక్ష్యమని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం స్థానిక రహదారుల అతిధిగృహం వద్ద జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ పోస్టర్‌ను కృష్ణచైతన్య ఆవిష్కరించారు. మండల వైసీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్ దేసు పద్మేష్, వైసీపీ నాయకులు కన్నెబోయిన వీరయ్య,ఔట్‌సోర్సింగ్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొల్లా భువనేస్వరి, నర్రావుల కొండలు,పూనూరి నరేంద్ర,ఉప్పులూరి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం: మోపిదేవి

విశాలాంధ్ర-నిజాంపట్నం: మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం అవరణంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 3వ విడత నగదు చెక్కు విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు పాల్గొని మాట్లాడారు. డిఆర్డిఏ పీడీ అర్జునరావు, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ యార్లగడ్డ మదన్, ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, వైసీపీ నేత ప్రసాదం వాసుదేవ, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, తహశీల్దార్ శిరీష, ఏరియా కోఆర్డినేటర్ రమాదేవి, మండల సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్, సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ఏపీఎం కృపా సాగర్, మండలంలోని సర్పంచులు, వీఓఏలు, డ్వాక్రా మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-జె. పంగులూరు: మండలంలోని ముప్పవరం గ్రామంలో ఉమేష్ చంద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంగులూరు ఎస్సై తిరుపతిరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ బాపట్ల ఎస్పీ వకూల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రయాణికుల సంక్షేమం కోసం ఈ చలివేంద్రాన్ని ఆటో యూనియన్ ఏర్పాటు చేయుటం అభినందనీయమన్నారు. ఉమేష్ చంద్ర ఆటో యూనియన్ కార్మికులు ఎంతో నిబద్ధతతో పనిచేస్తు పోలీస్ శాఖకు సహకరిస్తున్నారు. క్రమశిక్షణ కలిగిన ఆటో డ్రైవర్లు ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయటం సంతోషం అన్నారు.